ప్రవేశ పరీక్షను పరిశీలిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ నర్సయ్య

ప్రశాంతంగా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

92.02 శాతం మంది విద్యార్థులు హాజరు

జనగామ చౌరస్తా, మే 24 : పాలిటెక్నిక్ –2024 ప్రవేశ పరీక్ష శుక్రవారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. దీనికి సంబంధించిన వివరాలను పరీక్షల నిర్వహణ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఏ నర్సయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాల (ఏ, బీ) సెంటర్లతో పాటు యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాల (ఏ, బీ), స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఏ, బీ) సెంటర్లు కలిపి మొత్తం ఆరు పరీక్ష కేంద్రాల్లో సజావుగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో 1543 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 1420 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. 123 మంది గైర్హాజర్ అయినట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా 92.02 హాజరు శాతం నమోదైనట్లు తెలిపారు. యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి పరీక్ష కేంద్రానికి నలుగురు విద్యార్థులు పరీక్షా సమయానికన్నా ఐదు నిమిషాలు ఆలస్యంగా రావడంతో అధికారులు అనుమతించలేదని తెలిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు పకడ్బందీగా 144 సెక్షన్ అమలు చేశారు.

పెంబర్తిలోని టైలరింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ రూరల్, మే 24: మహిళలు అన్నిరంగాల్లో ముందుకెళ్లి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, ఇందుకోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం మండలంలోని పెంబర్తిలో మహిళా మండలి భవనంలో స్కూల్ యూనిఫామ్స్ దుస్తుల తయారీ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి ఆయన సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం కుడుతున్న యూనిఫామ్స్‌ను కలెక్టర్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలతో యూనిఫామ్స్ నిర్ణీత సమయంలో అందజేయాలని కోరారు. మహిళల ఆర్థిక ప్రగతి కోసం యూనిఫామ్స్‌ను గ్రామాల్లోనే కుట్టించేలా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. తద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఇక్కడ 3,117 యూనిఫామ్స్‌ను కుట్టి పెంబర్తి, సిద్దెంకి, పెద్దపహాడ్, చౌడారం కేంద్రాలకు పంపామని తెలిపారు. వీటిని జూన్ 5లోపు విద్యార్థులకు పంపిణీ చేసేలా కృషి చేస్తున్నామని డీఆర్డీవో మొగులప్ప ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. పాఠశాలలో తాగునీటి వసతి, అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉప్పగల్లు సంపత్ కుమార్, ఐకేపీ ఏపీఎం కవిత, సీసీలు శ్రీనివాస్, స్వప్న పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచాలి : డీఆర్డీవో

మాట్లాడుతున్న డీఆర్‌డీవో మొగులప్ప

బచ్చన్నపేట, మే 24 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని డీఆర్డీవో మొగులప్ప సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురామ కృష్ణతో కలిసి మొగులప్ప మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ప్రతి కూలికి పని కల్పించాలన్నారు. కూలిలు ప్రతి రోజు నాలుగు గంటలు పని చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన కూలీ వారికి వర్తించేలా కృషి చేయాలన్నారు. పని ప్రదేశంలో వసతులు కల్పించాలన్నారు. కొలతల ప్రకారం పనులు జరిగేలా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏపీవో కృష్ణ, అయా గ్రామాల టీఏ, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★డయాలసిస్ టెక్నీషియన్స్, OT- టెక్నీషియన్స్, ఫార్మసీ బాయ్స్ మరియు GNM నర్సులు అనుభవం గలవారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm.
NTW-0383

శుభవార్త
★18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గలవారు వెంటనే సంప్ర|| సెల్: 90599 62194.
NTK-311374

HOUSE FOR SALE
★WGL, కొత్తవాడ, లక్ష్మీ గార్డెన్స్ దగ్గర 182 గ.ల.E/F ఇల్లు G.F 1BHK+2BHK, 1st ఫ్లోర్ 2BHK+2BHK, 2nd Floor, 1BHK పార్కింగ్ G.F. కార్ @3 Bikes,1బోర్, WMC వాటర్. సంప్ర|| 9490421153, 9652979107
KMM_11663

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మల్కాపూర్‌లో మాట్లాడుతున్న సుంకె రవిశంకర్

పెంబర్తిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

కామారెడ్డిగూడెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

- కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి
- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, తాటికొండ రాజయ్య

చిల్పూరు, మే 24 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలని చొప్పదండి, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, తాటికొండ రాజయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మల్కాపూర్, చిల్పూరులో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశాల్లో వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఆచరణలో అమలు చేయలేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మళ్లీ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి రైతులను మభ్యపెడుతున్నారని, ధాన్యానికి బోనస్ రూ.500 అమలు చేయడం లేదన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏడవెల్లి కృష్ణారెడ్డి, జిల్లా యువజన నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, చిల్పూరు 4వ క్లస్టర్ ఇన్‌చార్జి మాలోత్ రమేశనాయక్, మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, మండల యూత్ అధ్యక్షుడు నారగోని రవిచంద్ర, మాజీ మార్కెట్ డైరెక్టర్ బత్తుల రాజన్‌బాబు, రంగు హరీశ్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రవీణ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు వెన్నం మాధవరెడ్డి, నాయకులు రచ్చ రవీందర్, పిట్టల మహేందర్, నారగోని రాజుగౌడ్, గడ్డమీది మహేందర్, నారగోని శ్రీనివాస్, మతెన రాజు పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రులే తగిన గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని అమ్మాపురంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సురేశ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకే రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, నాయకులు పిట్టల రాజు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్లలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : సమస్యలపై పోరాడే ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు పాశం రాజిరెడ్డి పట్టభద్రులను కోరారు. శుక్రవారం మండలంలోని పెంబర్తి, సిద్దెంకి, ఎర్రకుంట తండా, గోపరాజుపల్లి, చౌడారంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంకటి ఎల్లయ్య, మోత్కూరి కిషన్, మడిపల్లి సుధాకర్ గౌడ్, పుప్పాల మల్లయ్య, బీదని రవీందర్, సిద్దులు, కవిడే నగేశ్, ఒగ్గు మహేష్, రవి, శంకర్ నాయక్, మంజుల, నర్సింహులు, సుధాకర్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బ్లాక్‌మెయిలర్ చింతపండు నవీన్ అలియాస్ మల్లన్నను ఓడించి నిజాయితీకి మారు పేరు, ఉన్నత చదువులున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి సిరిసిల్ల మండల అధ్యక్షుడు అగ్గి రాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్యామ్, మాజీ ఎంపీపీ రమణారావు, సర్పంచ్‌ల ఫోరం బచ్చన్నపేట మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, వీఎస్సార్.నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

అమ్మాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పులలో..

దేవరుప్పుల : పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బరిలో నిలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పందెనబోయిన మధు ముదిరాజ్ నేతృత్వంలో పట్టభద్రులైన ఓటర్ల ఇళ్లకు వెళ్లి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లొడంగి వెంకన్న, మండల నాయకులు తోటకూరి కిష్టయ్య, జోగు సోమనర్సయ్య, తిరు మలేశ్, బాషిపాక అబ్బయ్య, జోగు ఐలమల్లు, రెడ్డిరాజుల కొండయ్య పాల్గొన్నారు. మరోవైపు బీఆర్ఎస్ మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, తీగల దయాకర్ నేతృత్వంలో కామారెడ్డిగూడెంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాకేశ్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. నాయకులు కొల్లూరు సోమయ్య, చింత రవి, సుడిగెల హనుమంతు, బిళ్ల యాదవరెడ్డి, కన్న రాంమూర్తి, కొడగాని ప్రభాకర్, తాళ్లపల్లి మహేశ్, గిరియాదవ్, చింత నరేందర్, గుండె రమేశ్, గాదరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని పట్టభద్రులంతా బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి ఓట్లు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మండలంలోని నెల్లుట్లలో ఆమె పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ చేసిన మోసాలను గమనించిన ప్రజలు ఆ పార్టీని ఛీత్కరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిట్ల ఉపేందర్‌రెడ్డి, నల్ల రాహుల్, గొంగళ్ల రాజు, మల్లికార్జున్, రియాజ్, చందు, అశోక్, వెంకటేశ్, శ్రీహరి, విజయ్, లింగమూర్తి, రాజశేఖర్, దిలీప్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవీన్ అలియాస్ మల్లన్నను చిత్తుగా ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని కూనూరు, ఉప్పుగల్లు, రఘునాథపల్లి గ్రామాల పట్టభద్రుల సమావేశాన్ని శుక్రవారం ఉప్పుగల్లులో నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు రవి శంకర్, రాజయ్యను పట్టభద్రులు సన్మానించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, నాయకులు గోలి కవిత, మహేందర్‌రెడ్డి, కడారి శంకర్, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి నరేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని పట్టణ కమిటీ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే పెద్దల సభలో ప్రశ్నించే గొంతుకగా ఉంటారని తెలిపారు. ఉన్నత ఉద్యోగాన్ని వదిలి ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చిన రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపునకు పట్టభద్రులు సహకరించాలని పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవీన్ అలియాస్ మల్లన్న బ్లాక్ మెయిలర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పేరం రాము, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్ రావు, నాయకులు కాటూరి కృష్ణమూర్తి, వెంకటనారాయణ, లింగయ్య, బాబర్, మల్లేశ్, సైదులు, హరీశ్, శోభన్, రణధీర్, ప్రవీణ్, శ్రీను పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, మే 24: మండలానికి చెందిన పలువురు ఇటీవల మృతి చెందగా మృతుల కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం పరామర్శించారు. గొల్లపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బట్ట యాదయ్య(58) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మన్‌పహాడ్‌లో బీఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షుడు బస్వ సోమనర్సయ్య తల్లి సత్తమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. లక్ష్మాతండాలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బానోతు జైహింద్ నానమ్మ జముకు ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, చింత రవి, ఏల సుందర్, కారుపోతుల భిక్షపతి, అనంతోజు కృష్ణమూర్తి, జోగు సోమనర్సయ్య, కుతాటి నర్సింహులు, గడ్డం రాజు, వర్రె మధు యాదవ్, కాసోజు వెంకటాచారి, తీగల సత్యనారాయణ, బట్ట యాదగిరి, బట్ట సైదులు, తీగల పరశురాములు, తీగల సోమయ్య, సూరయ్య, కోనేటి రామచంద్రు, బట్ట మధు తదితరులు పాల్గొన్నారు.

పల్లెప్రగతి పనులు పరిశీలించిన జడ్పీ సీఈవో

పనులను పరిశీలిస్తున్న అనిల్‌కుమార్

జఫర్‌గఢ్, మే 24 : మండలంలోని తీగారంలో పల్లెప్రగతి పనులను జడ్పీ ఇన్‌చార్జి సీఈవో, డీపీవో అనిల్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. పల్లెప్రగతి లో చేపట్టిన వైకుంఠధామం, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణాలను ఆయన సందర్శించారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ పల్లె ప్రగతి లో చేపట్టిన అన్ని పనులను, ఆస్తులను తరచూ పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పరిశీలించాలని కోరారు. మొక్కలు ఎండిపోకుండా నీళ్లు పట్టాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు

దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

జనగామ చౌరస్తా, మే 24 : జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ చమన్ ఏరియాకు చెందిన ఉల్లెంగుల లలిత ఇటీవల తనతో పాటు తన బంధువులపైన దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ మేరకు ఆమె శుక్రవారం అర్బన్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. లలిత విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 19న తన భర్త ప్రభాకర్ ఆర్థిక సమస్యలతో ఇంట్లో ఉరేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. పరపతి సంఘంలో ప్రభాకర్ ఆర్థిక లావాదేవీలు నిర్వహించే క్రమంలో కొన్ని ఆర్థిక సమస్యలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రభాకర్‌ను పరపతి సంఘం సభ్యులు తీవ్ర ఒత్తిడి చేసిన కారణంగా మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు లలిత ఆరోపించారు. ఈ నెల 21న ప్రభాకర్‌కు 3వ రోజు నిర్వహించిన నేపథ్యంలో తమ కులానికి చెందిన కొందరు అకారణంగా లలితతో పాటు ఆమె బంధువులపై దాడి చేసినట్లు ఆమె తెలిపారు. ఈ ఘటనపై ఈ నెల 23న కుల పంచాయితీ నిర్వహించి లలితను నష్టపరిహారం చెల్లించాలని పెద్దమనుషులు తీర్మానించినట్లు తెలిపారు. లేదంటే లలిత కుటుంబాన్ని కులం నుంచి సామాజిక బహిష్కరణ చేస్తామని హెచ్చరించినట్లు ఆమె పేర్కొన్నారు. పెద్దమనుషుల నుంచి రక్షణ కల్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు లలిత వెల్లడించారు.

బాధితులకు 19 సెల్‌ఫోన్లు అప్పగింత

పోలీసులకు ఏసీపీ అభినందన


జనగామ పీఎస్‌లో బాధితులకు సెల్‌ఫోన్లు ఇస్తున్న ఏసీపీ అంకిత్‌కుమార్

జనగామ చౌరస్తా, మే 24 : ఇటీవల జిల్లాకు చెందిన పలువురు 19 సెల్ ఫోన్లను పోగొట్టుకున్న నేపథ్యంలో శుక్రవారం జనగామ అర్బన్ పీఎస్‌లో ఏసీపీ అంకిత్ కుమార్ వీటిని బాధితులకు అప్పగించారు. ఏసీపీ మాట్లాడుతూ సెల్‌ఫోన్ చోరీకి గురైన బాధితులు వెంటనే సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్. జీఓవీ.ఇన్) వెబ్‌సైట్‌లో తమ సెల్‌ఫోన్ ఐఎంఈఐ నంబర్, కంపెనీ పేరు, మాడల్, కొనుగోలు చేసిన రశీదు, మీ సేవాలో దరఖాస్తు చేసిన రశీదు నంబర్‌ను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితులు పోగొట్టుకున్న తమ సెల్ ఫోన్‌ను తిరిగి పొందే అవకాశం ఉంటుందని అంకిత్‌కుమార్ పేర్కొన్నారు. బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను తిరిగి అప్పగించడంలో ప్రతిభకనబర్చిన కానిస్టేబుల్ సురేశ్‌ను ఆయన అభినందించారు. పీఎస్ పరిధిలో ఇప్పటి వరకు 120 సెల్ ఫోన్లను ట్రేస్ చేసి పట్టుకున్నట్లు ఏసీపీ అంకిత్‌కుమార్ విలేకరులకు వెల్లడించారు. అనంతరం సెల్ ఫోన్లను అప్పగించిన పోలీసులకు బాధితులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డి, టెక్నిషియన్ టీమ్ ఐలపాక సురేశ్, గుడెల్లి రమేశ్ పాల్గొన్నారు.

నేడు, రేపు లక్ష్మాపూర్‌లో దుర్గామాత వేడుకలు

బచ్చన్నపేట, మే 24 : మండలంలోని లక్ష్మాపూర్‌లో శని, ఆదివారాల్లో దుర్గామాత వేడుకలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ నూకల నవ్యానర్సిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ శనివారం గ్రామ దేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, మాతమ్మకు బోనాలు సమర్పించడంతో పాటు రాత్రి దుర్గామాతకు పూజలు చేస్తారని తెలిపారు. అనంతరం బోనాలతో మొక్కులు చెల్లిస్తారని ఆమె వెల్లడించారు. ఇందుకోసం గ్రామంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. లైటింగ్‌తోపాటు భక్తులు తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఆదివారం ఊరంతా దుర్గామాతకు మొక్కులు చెల్లించి, వనభోజనాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

దేవరుప్పుల, మే 24: మండలంలోని కామారెడ్డిగూడెం వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని గ్రామానికి చెందిన యువకులు శుక్రవారం తహసీల్దార్ హుస్సేన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు చింత నిఖిల్, చింత ఉపేందర్ మాట్లాడుతూ వాగులోని ఇసుకను తోడడం భూగర్భజలాలు తరుగుతున్నాయని అన్నారు. స్థానిక అవసరాలకు తహసీల్దార్ కూపన్లు అందిస్తే ఫర్వాలేదని, కానీ ఇతర గ్రామాలకు కూపన్లు ఇవ్వడం వల్ల వందలాది ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారని వారు తెలిపారు. కొన్నేళ్లుగా దళారులు ఇసుకను తరలిస్తుండడంతో భూగబర్భ జలాలు అడుగంటి బోర్ల నుంచి నీళ్లు రావడం లేదని తెలిపారు. దీంతో పంటలు పండించలేని స్థితి ఉంద న్నారు. రైతుల సమస్యలను గమనించి ఇతర గ్రామాలకు కూపన్లు ఇవ్వొద్దని తహసీల్దార్‌ను వారు కోరారు.

'ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలి'

బచ్చన్నపేట, మే 24 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప పట్టభద్రులను కోరారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డితో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీరప్ప మాట్లాడుతూ దేశంలో సుస్థిర పాలన అందించే సత్తా కేవలం బీజేపీకే ఉందన్నారు. అవినీతి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండెం నగేశ్, బంగారు మహేశ్, కూరెళ్ల వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు షురూ..

- తొలిరోజు ఫస్టియర్‌లో 721 మంది, సెకండ్ ఇయర్‌లో 327 మంది విద్యార్థుల హాజరు

జనగామ చౌరస్తా, మే 24 : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ థియరీ పరీక్షలు శుక్రవారం జిల్లాలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన ఫస్టియర్ జనరల్ విభాగం పరీక్షకు 464 మంది, ఒకేషనల్‌కు 257 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి కే ఆంజనేయరాజు తెలిపారు. జనరల్, ఒకేషనల్ కలిపి 51 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించిన సెకండ్ ఇయర్ జనరల్ విభాగం పరీక్షకు 251 మంది, ఒకేషనల్ పరీక్షకు 76 మంది విద్యార్థులు హాజరుకాగా, 14 మంది గైర్హాజర్ అయినట్లు ఆంజనేయరాజు తెలిపారు.

స్వామి వారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం

జఫర్‌గఢ్, మే 24 : మండల కేంద్రంలో వెలిసిన వేల్పుగొండ లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణం శుక్రవారం వైభవంగా జరిగింది. పడమటి కొండపై కొలువుదీరిన స్వామి వారి కల్యాణోత్సవాన్ని గుట్ట కిందనున్న సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో అర్చకులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదానం చేశారు.

ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్ షాపుల తనిఖీ

బచ్చన్నపేట, మే 24 : మండల కేంద్రంలోని ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్ షాపులను శుక్రవారం సాయంత్రం జిల్లా లీగల్‌మెట్రాలజీ అధికారులు తనిఖీ చేశారు. జిల్లా అధికారి శ్రీనివాసులు నేతృత్వంలో గరిష్ట, కనిష్ట ధర, తయారీ చిరునామా కస్టమర్‌కేర్ వివరాలు పరిశీలించారు. వివరాలు సక్రమంగా లేని వాటిపై కేసులను నమోదు చేసి ఆయా షాపులకు రూ.33 వేల జరిమానా విధించారు.

విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి

చిల్పూరు, మే 24 : విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని మల్కాపూర్‌కు శనివారం వచ్చిన ఆయన రైతులతో మాట్లాడారు. విడిగా ఉన్న విత్తనాలను, లైసెన్సు లేని షాపుల్లో తీసుకోవద్దన్నారు. వ్యవసాయ శాఖ ఆమోదం ఉన్న వాటినే డీలర్ల వద్ద కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు తీసుకోవాలన్నారు. సందేహాలుంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బూర్ల నర్సింహులు, గుగులోత్ వినయ్‌కుమార్, భూక్యా రేవంత్, మాచర్ల ప్రవళిక పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి


కరుణాకర్(ఫైల్)

లింగాలఘనపురం, మే 24 : విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని పటేలుగూడెంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన గట్టగల్ల కరుణాకర్(21) డిగ్రీ చదువుతూ భవన నిర్మాణ పనులు చేస్తున్నాడు. శుక్రవారం పటేలుగూడెంలో భవననిర్మాణ పనులకు వెళ్లిన కరుణాకర్ సాయంత్రం వాటర్ ట్యాంకు వద్ద కాళ్లు కడుక్కుంటుంగా విద్యుత్ తీగ తగిలి షాక్ వచ్చి అక్కడి కక్కడే మృతిచెందాడు. మృతుడికి తల్లి దండ్రులు గట్టగల్ల ప్రమీల–ఆగమల్లయ్య, ఇద్దరు సోదరులు ఉన్నారు. ఈ ఘటనలపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.